కళంకితులను టిటిడి బోర్డు నుంచి తొలగించండి: సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో వివిధ రకాల నేరాల్లో చిక్కుకుపోయి కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారిని సభ్యులుగా నియమించటం అన్యాయమని, తక్షణం వారిని తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలు కోరారు. సమాజంలో ప్రజా వ్యతిరేకులుగా మారి, ప్రభుత్వ ఆస్తులను, సంపదను కొల్లగొట్టే వారిని భక్తుల మనోభావాలకు విఘాతం కలిగించే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని విమర్శించారు. తిరుమల బోర్డులో వారి గతాన్ని పరిశీలన చేయకుండా సభ్యులుగా చేయటం క్షంతవ్యం కాదని మండిపడ్డారు.

ఉద్యోగ కార్మిక సమస్యలు తక్షణం పరిష్కరించాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రుయా హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రథమ మహాసభను ఆదివారం రుయా హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ రుయా హాస్పిటల్లో ఆప్కాస్, పర్మినెంట్, ఏ వన్ సర్వీసులో పనిచేసినటువంటి కార్మికులందరూ కలిసి ఒక వేదిక పైకి వచ్చి ప్రథమ మహాసభ నిర్వహిస్తున్న విధానాన్ని అభినందించారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం రుయా యాజమాన్యం పట్టించుకుని పరిష్కరించాలన్నారు. 1180 పడకల గల ఈ హాస్పిటల్లో సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉందన్నారు. కార్మికులపై పనిభారం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఫోర్త్ క్లాస్ సిబ్బందిని నియమించాలని, ఆప్కాసులో పనిచేస్తున్న వారిని మూడు సంవత్సరాలు

పైబడిన వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులందరికీ యూనిఫామ్, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ రుయా హాస్పిటల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక సమస్యలను తక్షణ పరిష్కారానికి కషి చేయాలని, ఏవన్ సర్వీసులో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టర్ కార్మికుల పట్ల తీవ్రమైనటువంటి అన్యాయంగా ప్రవర్తిస్తున్నాడని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేకుండా కార్మికులకు ద్రోహం చేస్తున్నాడన్నారు. 200 మంది పనిచేయాల్సిన చోట కేవలం 110 మంది మాత్రమే పనిచేస్తున్నారన్నారు. 50, 60 మందిని ఎఫ్ఆర్ఎస్ పేరుతో సంతకాలు చేయించుకొని డ్యూటీలు చేయకుండా ఐదారువేలు చెల్లించి, మిగిలిన మొత్తాన్ని దిగమింగుతున్నారని విమర్శించారు. కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని, సూపరింటెండెంట్ స్పందించి పరిష్కరించాలన్నారు.

రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రభు, ఏడి మాట్లాడుతూ రుయా లో ఆప్కాస్ ,పర్మినెంట్, ఏ వన్ సర్వీసులో పనిచేస్తున్న కార్మికులు ఏకతాటిగా ఐక్యమత్యంతో ఒక వేదికపైకి వచ్చి మహాసభను జరుపుకోవడం మంచి శుభ పరిణామం అన్నారు. తమ దష్టికి వచ్చిన సమస్యలను తమ పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించడానికి కషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి వెంకటేశ్వర్లు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రత్నకుమార్ టాటా బాయ్, ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు సురేష్, బాబు, గిరిబాబు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, ఆప్కా స్టేట్ ప్రెసిడెంట్ జి చిన్న బాబు, ప్రియా హాస్పిటల్ నాయకులు గురవయ్య, సుబ్రహ్మణ్యం, నరసింహులు, సుబ్బు, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

నేడు సిఎం జగన్ నగరికి రాక

'జగనన్న విద్యా దీవెన'కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జగనన్న విద్యాదీవెనకు నగరి వేదిక కానుంది.. ఇప్పటికే సభావేదిక ముస్తాబయ్యింది. సోమవారం సిఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన ఏప్రిల్- జూన్ త్రైమాసిక లబ్దిని రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పకడ్బందీ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ఇప్పటికే పూర్తి చేసింది. సభావేదిక, హెలిప్యాడ్ వద్ద పటిష్టంగా గ్యాలరీల నిర్వహణ, తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు, గ్రీన్‌రూమ్‌తో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు సిద్ధం చేశారు. బహిరంగసభ ప్రాంగణాన్ని డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, చిత్తూరు, రాజంపేట ఎంపిలు ఎన్.రెడ్డెప్ప, పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి, ఎంఎల్‌సి తలశీల రఘురాం, భరత్, సిపాయి సుబ్రమణ్యం, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, సత్యవేడు ఎంఎల్ఎ ఆదిమూలం పరిశీలించారు.

మలేషియాకు మహిళా వర్సిటీ విసికి ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విసి ఆచార్య డి. భారతిని యూనివర్సిటీ మలేషియా కెలన్టన్ (యుఎంకె) ఆహ్వానించింది. ఈ మేరకు ఆమె ఈ నెల 29న మలేషియా బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా మహిళ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి మాట్లాడుతూ యు.ఎం.కె మలేషియా వర్సిటీతో మహిళా వర్సిటీ అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయు) కుదుర్చుకోనున్నదని, దీనివలన మహిళా యూనివర్సిటీ అంతర్జాతీయంగా ఇంకా అభివద్ధి చెందగలదని తెలిపారు. ముఖ్యంగా సైన్సెస్ విభాగాలలో సంయుక్తంగా అకడమిక్ అంశా లు పొందుపరచటం, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, స్టూడెంట్ ఎక్స్చేంజ్, స్టూడెంట్ ఇంటర్షిప్స్ తదితర అంశాల లో ఎంఓయు కుదుర్చుకోనున్నట్టు తెలిపారు. కాన్ఫరెన్స్ లో భాగంగా ఈ ఎంఓయు మీద సంతకాలు చేయనున్నారు. అదేవిధంగా 30వ తేదీ మలేషియాలోని మరో యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మలేషియా టెరింగన్ ను (యుయంటి) సందర్శించనున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా స్టింగ్ లెస్ లెస్ బి హనీ ప్రాజెక్టును సందర్శించనున్నారు.

శ్రీనివాస సేతు సెగ్మెంట్ రోడ్డు సిద్ధం చేయాలి : కమిషనర్

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనులను ఆదివారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామికి సూచనలు చేస్తూ మూడవ సెగ్మెంట్ ను ఆదివారం పెట్టడంతో శ్రీనివాస సేతుపై పూర్తి స్థాయిలో సెగ్మెంట్లు ఏర్పాటు పూర్తి అయినట్లేనన్నారు. ఆ తరువత వారంలోపు స్ట్రేషింగ్ పనులు పూర్తి చేసి ఆ తరువాత తారు రోడ్డు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఈ మోహన్ కి కమిషనర్ సూచనలు చేస్తూ శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి అయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వచ్చే నెల 18లోపు ఈ పనులు పూర్తి చేసి మొత్తం శ్రీనివాస సేతు ప్రాజెక్టుని 18వ తేది ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.

సిమెంట్ రోడ్డు 'బురద'మయం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న, సప్తగిరి గ్రామీణ బ్యాంకు పక్క వీధిలో ఓ వ్యక్తి తన ఇంటి పైకి వర్షం నీరువస్తున్నదనే సాకుతో ఇంటి పక్కన ఉన్న మట్టిని తీసి సిమెంట్ రోడ్డుపై వేయడంతో వర్షం వస్తే సిమెంట్ రోడ్డుమీద నీరు నిలిచిపోయి రోడ్డంతా బుడదమయం అవుతుంది, దీంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లవారు వర్షపు నీటితో బురద మయం గా వున్న రోడ్డుపై నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఈ విషయమై స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లగా మట్టిపోసిన వ్యక్తికి వార్నింగ్ ఇచ్చారు. అయినా ఆ వ్యక్తి పట్టించుకోకపోవడంతో స్థానికుల ఇబ్బందులు వర్ణనాతీతం. స్కూటర్లు స్కిడ్ అవుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పిల్లలు, వృద్ధులు జారిపడుతున్నారని వాపోతున్నారు.

ఎక్స్‌అఫిషియో సభ్యులుగా మోహిత్‌రెడ్డి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి -తిరుమల

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆదివారం ముగ్గురు సభ్యులు శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 28 మందితో టీటీడీ బోర్డు ఏర్పాటైన విషయం తెలిసిందే. వీరిలో తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులుగా సుదర్శన్ వేణు, నెరుసు నాగసత్యం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని జేఈవో వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్, హరీంద్రనాథ్ పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులుగా మరో ఇద్దరూ...

పాఠశాలల్లో అన్ని పండుగలు జరపాలి

క్యాంపస్ : 'స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి వంద వసంతాలు పూర్తవుతుందని, ఈ 24 ఏళ్ల కాలంలో దేశ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర ఏంటి? ఎలా ఉండాలి' అనే అంశంపై కార్యశాల జరిగింది. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్టుమెంట్ సెమినార్ హాలులో డిగ్రీ, విశ్వ విద్యాలయాల అధ్యాకులకు మిషన్2047 పేరుతో కార్యశాల నిర్వహించారు. తిరుపతి చాప్టర్ ప్రముఖ్ డాక్టర్ హరికష్ణ పాకనాటి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయుర్వేదిక్ కళాశాల సూపర్నెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్, తెలుగు ప్రాంత సహ ప్రముఖ్ మారుతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాలలో, కళాశాలలోను అన్ని మతాల, ప్రాంతాల పండుగలను నిర్వహించి సమానత్వాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా శిక్షణ, పోటీలలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య మాధవ నాయుడు, డా. విజయభాస్కర్ రెడ్డి, అబాకస్ రామకష్ణారెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

తిరుమలలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఈ కారణంగా ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

సిఎం సారూ..చెరకు బకాయిలు చెల్లించండి : రైతుసంఘం

పిచ్చాటూరు : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెరకు ఫ్యాక్టరీల యాజమాన్యాల చేతిలో బలైపోయిన చెరకు రైతులను ముఖ్యమంత్రి ఆదుకొని వారి బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూతబడిన చెరకు ఫ్యాక్టరీలను తెరిపించకపోగా ఉమ్మడి జిల్లాలోని "మయూర" యాజమాన్యం 20 కోట్ల రూపాయలు," నేతమ్స్" షుగర్స్ యాజమాన్యం 35 కోట్ల రూపాయలు రైతులకు నాలుగు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సైతం నిమ్మకునీరెత్తినట్లు ఉందన్నారు.

టీపిపిఎం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతిలోని టీ పి పి ఎం హై స్కూల్ లో ఆదివారం 1975-1976 మధ్యకాలంలో 10 వ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమావేశం జరిగింది. ఆనాటి విద్యార్థులు దొరస్వామి రెడ్డి, దుర్గా వరప్రసాద్, వనం గౌరీ శంకర్, ఉదయభాను నేతత్వంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొనడానికి స్థానికంగానే కాకుండా వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని నాలుగున్నర దశాబ్దాల నాటి అనుభూతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఆనందకుమార్ తో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు మునిరామయ్య, భారతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాము చదివిన స్కూలుకి రూ 10 వేలు విలువైన ఫర్నిచర్ ను విరాళం గా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు

వైఎస్‌ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మణినాయుడు

బిఎన్ కండ్రిగ : మండలంలోని వి ఎస్ పురం గ్రామానికి చెందిన సీనియర్ నేత మణినాయుడును వైయస్సార్సీపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తన నియామకానికి చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మండల కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి, పార్టీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు, వైఎస్సార్సీపీ బలోపేతానికి కషిచేసి జగనన్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 లో మళ్లీ జగనన్నను సీఎం చేయటానికి కషి చేస్తానని తెలిపారు, ఆదివారం ఆయన్ను వి ఎస్ పురం గ్రామ సర్పంచ్ భర్త కష్ణయ్య, యూత్ నాయకులు కిరణ్ యాదవులు పూలమాలతో సన్మానించారు.

టిడ్కో లబ్దిదారులు గుర్తింపు కార్డులివ్వాలి : రూరల్ ఎస్ఐ

ప్రజాశక్తి - గూడూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించిన తిరుపతి జిల్లా గూడూరు గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న టిడ్కో గహాలు పొందిన లబ్ధిదారులు ,కొత్తవారికి అద్దెకు ఇచ్చే క్రమంలో అద్దెకు చేరే వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర గుర్తింపు కార్డులు జిరాక్స్‌లను పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలని రూరల్ ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. ఆదివారం టిడ్కో గృహాలను పరిశీలించారు. నివాసం ఉంటున్న వారికి పలు సూచనలు చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఘటన జరిగినా పోలీసు శాఖ నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. ఈ గృహాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి ఆగడాలను నియంత్రించేందుకు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

రాజకీయ ఫ్లెక్సీలు తొలగించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణ ప్రముఖ కూడళ్లు, సర్కిళ్ల వద్ద శ్రీకాళహస్తి దేవస్థానం ఏర్పాటు చేసిన ఆర్చిలకు కట్టిన రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే తొలగించాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. దేవస్థానం ఆర్చీల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల శోభ పోవడమే కాకుండా భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు.

పరశురామేశ్వరుని సేవలో సినీనటుడు గుండు సుదర్శన్

ఏర్పేడు : గుడిమల్లం లోని పరశు రామేశ్వర ఆలయాన్ని సినీ నటుడు గుండు సుదర్శన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి చైర్మన్, ఆలయ అధికారులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. గుడిమల్లం యొక్క విశిష్టతని తెలియజేసి వారికి దర్శనం చేయించారు. దర్శనం అనంతరం గుండు సుదర్శన్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప గుడిని చూసి తన్మయత్వానికి లోనయ్యానని తెలిపారు. వారితోపాటు 'వే 'ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య, లైఫ్ సొసైటీ వినయ్ కుమార్, తూకివాకం ఎంపీటీసీ ఆనందరావు దర్శించుకున్నారు.



బహుముఖ ప్రజ్ఞాశాలి భూమన్

'మూడు తరాల మనిషి'పై ప్రశంసల జల్లు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'భూమన్ బహుముఖ ప్రజ్ఞాశాలి' అని వక్తలు ప్రశంసల జల్లు కురిపించారు. సమాజ హితంకోసం అనేక ఉద్యమాలను చేసిన గొప్ప సంఘ సంస్కర్తని కొనియాడారు. 'మూడుతరాల మనిషి భూమన్' పుస్తకావిష్కరణ సభ మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో తిరుపతి ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా భూమన్‌కు ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవ విసాక వేదిక గౌరవాధ్యక్షులు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజల కోసం భూమన్ తిరుపతి వేదికగా అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. 55 సంవత్సరాల క్రితమే రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాలకు మారుపేరుగా నిలిచారన్నారు. తమ జీవన గమనాన్ని మార్చిన వారిలో త్రిపురనేని, భూమన్ ముందు వరుసలో ఉంటారన్నారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా గుండె నిబ్బరంగా ఉండాలని తన అన్న భూమన్ ద్వారానే స్ఫూర్తిని పొందానన్నారు. తాము విప్లవ రాజకీయాల నుంచి ఉద్భవించిన వారమన్నారు. అందుచేత తాను నాస్తికుడని, క్రైస్తవుడని దురుద్దేశ్యంతో, రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తూ మాట్లాడుతున్న వారి మాటలకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని హెచ్చరించారు. టిటిడి ఛైర్మన్‌గా గతంలోనూ అనేక కార్యక్రమాలను నిర్వహించానని గుర్తు చేశారు. విమర్శలకు, తిట్లకు భయపడి ఆపే ప్రసక్తే లేదనిహెచ్చరించారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి మాట్లాడుతూ

భూమన్‌తో తనకు 20 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధ బాంధవ్యాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు భూమన్ చేపట్టిన ఉద్యమాలు తన మదిలో ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్నీ పుస్తకాలను సమాజానికి అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో శ్వేత డైరెక్టర్‌గా డిజిటల్ లైబ్రరీగా మార్చడం భూమన్ ముందు చూపుకు నిదర్శనమన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో పెరుగుతూనే...ఆధ్యాత్మిక చింతన పెంచుకున్న గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు. తరిగొండ వెంగమాంబ ను కొత్తగా పరిచయం చేసిన సుపరిచితుడుగా భూమన్ ను కొనియాడారు. వేదాలు, ఇతిహాసాలు, పురాణాలను ఆయన ఆస్వాదిస్తారని చెప్పారు. భక్తి విశ్వాసాలు దెబ్బతినేలా టిటిడిపైనా, ఛైర్మన్‌పైనే వచ్చే విమర్శలను స్థానికులు ఎదుర్కోవాలన్నారు. నాలుగు సంవత్సరాల్లో టీటీడీ చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను వచ్చే నెలలో మహతి ఆడిటోరియంలో ప్రదర్శించనున్నట్టు ఏవీ ధర్మారెడ్డి వెల్లడించారు. విశిష్ట అతిథి అమరరాజా సంస్థల అధినేత గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ భూమన్ పుస్తకాల పురుగని అన్నారు. సభకు జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ అధ్యక్షత వహంచారు. ఆత్మీయ అతిథిగా సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్ మాట్లాడారు.

సన్మాన గ్రహీత భూమన్ మాట్లాడుతూ సమాజ హితం కోసం తాను, తన తమ్ముడు భూమన కరుణాకర్‌రెడ్డి నిచేస్తున్నామన్నారు. తమ కుటుంబ వారసుడుగా డిప్యూటీ మేయర్ హోదాలో అభినయ్‌రెడ్డి అందరి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. తిరుమల వన్యప్రాణుల అంశంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆక్షేపించారు. తిరుపతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, మానవ వికాస వేదిక ప్రతినిధులు సాకం నాగరాజు, శైలకుమార్ పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు 'సమగ్ర సంక్షేమ బోర్డు' ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పాలక ప్రభుత్వాలపై ఆధారపడకుండా తమకు తాముగా ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం డిమాండు చేశారు. జీవో నం.21ని తక్షణమే రద్దు చేసి ఆటో కార్మికులపై అక్రమ జరిమానాలను అరికట్టకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆ సంఘం అనుబంధ తిరుపతి జిల్లా ఆటో కార్మికుల యూనియన్ ప్రప్రథమ మహాసభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ ధరలు విపరీతంగా పెరిగాయని వాపోయారు. ఆటో రిపేర్లకే పెట్టుబడుల్లేని దుర్భర స్థితిలో కేంద్రం తీసుకొచ్చిన మోటారు వెహికల్ సవరణ చట్టం 2019, జీవో నం.21 ఆటో కార్మికుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, ఆర్టీవో అధికారులు అక్రమ జరిమానాలు, ఈ-చలాన్లు వేస్తూ ఆటో కార్మికుల జీవితాలను రోడ్డున పడేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. జీవో నం.21ని రద్దు చేయాలని కోరారు. కేరళ, తమిళనాడు తరహాలో ఆటో కార్మికుల కోసం సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో నుంచి తక్కువ వడ్డీతో ఆటోల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆటో కార్మికుల పొట్టగొడుతున్న ఓలా, ఊబర్, ర్యాపిడో లాంటి విదేశీ కంపెనీల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ తరహాలో ఆటో కార్మికులపై పన్నును డీజిల్ పై వసూలు చేసి, థర్డ్ పార్టీ ద్వారా ఇన్సూరెన్స్ చేయాలని సూచించారు.

ఏపీ ఆటో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్ ఆటో కార్మికుల పక్షాన చేసిన హామీలను అమలు చెయ్యడంలో విఫలమయ్యారని విమర్శించారు. సంక్షేమ బోర్డు ఊసేలేదన్నారు. వాహనమిత్ర పేరిట ఏడాదికి రూ.10 వేలు అందజేస్తున్నా అర్హులందరికీ అందడం లేదని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది ఆటో కార్మికులు ఉంటే మొదటి ఏడాది 3 లక్షల మందికి, రెండో ఏడాది 2లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర సాయమందిందని వివరించారు. మూడో విడతలో మరి ఎంతమందికి సాయం చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఓవైపు వాహన మిత్ర సాయాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేసీ, అదే రోజు ఆర్టిఐ, పోలీస్ శాఖ అధికారులను తనిఖీలకు పంపి ఇచ్చిన సొమ్మును జరిమానా రూపంలో ఆటో కార్మికుల నుంచి ముక్కు పిండి వసూలు చేసుకుంటున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఐక్య పోరాటాల ద్వారా ఆటో కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మహాసభ నుంచే సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మురళి, రమణ, మనోహర్, వెంకటేష్, మురుగేష్, కుమార్, దుర్గ, గంధం మణి, పెనగడం గురవయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష కార్యదర్శులుగా బివి రమణయ్య, మురళి

గూడూరు : ప్రథమ మహాసభలో నూతన కమిటీ ఎంపికయ్యింది. తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా జి.బాలసుబ్రమణ్యం, తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా బి.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా తంజావూరు మురళిని ఆటో కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆఫీస్ బేరర్స్ గా 15 మందిని, కమిటి సభ్యులుగా 18మందితో నూతన కమిటి ఎన్నికయ్యింది.

'స్త్రీ' భవనంలో స్త్రీలకు అగచాట్లు

మూత్ర విసర్జనకూ పొదల చాటుకు..

ప్రజాశక్తి - ఓజిలి

ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమావేశాలకు విచ్చేస్తున్న పొదుపు మహిళలు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్రవిసర్జనకు అవకాశం లేకపోవడంతో పొదల చాటుకు వెళ్లాల్సిన పరిస్థితని వారు వాపోతున్నారు. ఓజిలి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం, ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమావేశాలకు హాజరవుతున్న పొదుపు మహిళల ఆవేదన వర్ణాతీతంగా మారింది. మహిళలు ఆర్థిక పురోగతిలో ప్రథమ స్థానంలో ఉండాలని మహిళలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస అవసరమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించలేక పోయింది. సమావేశాలకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మహిళలు విచ్చేస్తుంటారు. వీరికి మరుగుదొడ్ల సదుపాయాలు లేక పొదల చాటుకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు కుమ్మరించి ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో ఇది సాధ్యపడటం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతంలో మహిళలకు అత్యవసర మరుగుదొడ్లను నిర్మించకపోవడం పట్ల ప్రభుత్వంపై అసంతప్తి వ్యక్తపరుస్తున్నారు. మహిళల పట్ల ప్రభుత్వ అధికారులు అలసత్వం వహించడం సరికాదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మహిళలకు మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలని విన్నవించుకుంటున్నారు.

దేశ సమగ్రత, సమైక్యత కోసమే ఉమ్మడి పౌరస్మృతి

ప్రజాశక్తి - క్యాంపస్ :

దేశంలో అందరికీ ఒకే విధమైన చట్టం అమలులో ఉండాలని ప్రముఖ జర్నలిస్ట్ రాకా సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి సంస్కత విద్యాపీఠంలో సమలోచన అనే సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పౌరస్మతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాకా సుధాకర్ మాట్లాడుతూ 1947లో స్వాతంత్రం అనంతరం ఈ దేశంలో రావలసిన ఉమ్మడి పౌరస్మృతి చట్టం నేడు 76 సంవత్సరాల తర్వాత ఆలస్యంగా వస్తోందని ఆవేదన చెందారు. ఈ చట్టం ఒక మతానికో ఒక వర్గానికో పరిమితమైంది కాదని తెలిపారు. ఒకే దేశం ఒకే ప్రజ ఒకే చట్టం అనే రీతిలో ఈ దేశ భవిష్యత్తు కోసం సమైక్యత కోసం ఉమ్మడి పౌరస్మతి చట్టం నేడు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది ఎం.నాగరాజు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని వేర్వేరు వర్గాల వారికి అనేక రకాలుగా చట్టాలు ఉండటం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాలోచన సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అశోక్, జిల్లా కన్వీనర్ డాక్టర్ మార్గాని సోమశేఖర, జిల్లా సమాలోచన మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీ ప్రియ, డాక్టర్ దత్తాత్రేయ, దొమ్మరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఈపిసీ ఖాతాలో మరో అవార్డు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

ఆదివారం గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీలో అఖిల భారత ఎన్జీవో సంక్షేమ సంఘం ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవకులను జాతీయ సేవా రత్న అవార్డులను అందించారు. ఇందులో భాగంగా వరదయ్యపాలెం కు చెందిన బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షుడు రియాజ్ని జాతీయ సేవా రత్న పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని, దీని స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. సహకారం అందిస్తున్న మిత్రులకు శ్రేయోభిలాషులకు ఈ అవార్డు అంకితం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పి రెడ్డి, గుంటూరు డిప్యూటీ మేయర్ సజీల తదితరులు పాల్గొన్నారు.

ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రజలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించే పంటలు అందించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని ప్రకతి వ్యవసాయ పరిశోధకులు డాక్టర్ కె. గంగాధరం పేర్కొన్నారు. తిరుపతి కెనడి నగర్ లో నాబార్డ్ డీడీఎం ద్వారా కార్యాలయాన్ని ప్రారంభించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అందించడానికి ' భూలక్ష్మి ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ'ను ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం చేయాలనుకునేవారు తమను సంప్రదించి విత్తన దశ నుండి కోత దశ వరకు ఒప్పంద పద్ధతిలో ప్రకతి వ్యవసాయ పద్ధతులను పాటించే విధంగా తగిన తర్ఫీదును రైతులకు అందిస్తామన్నారు. భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి, వినియోగదారులకు నాణ్యమైన ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చి మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించిన ప్రోత్సాహకులకు, సంస్థ డైరెక్టర్లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



నూతనంగా సుజిత్ ఇంటర్నెట్ సెంటర్

బిఎన్ కండ్రిగ : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఇంటర్నెట్ సెంటర్లో పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు , మనీ ట్రాన్స్ఫర్, బయోమెట్రిక్ ద్వారా డబ్బులు ఇవ్వడం, తీసుకోవడం, ఆధార్ కార్డులలో అడ్రస్సు, జిల్లాలు, పుట్టిన సంవత్సరం మార్పులు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ ఎల్ ఆర్, లామినేషన్, కోవిడ్ సర్టిఫికెట్, ప్రావిడెంట్ ఫండ్ అప్లై, పాస్ పోర్ట్ చేయబడును. ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, సందేహాలకు 8019802349 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

హిందీ ఉపాధ్యాయుల సంఘం డైరీ ఆవిష్కరణ

పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా హిందీ ఉపాధ్యాయుల సంఘం డైరీ ని జిల్లా విద్యా శాఖ అధికారి డా.వి.శేఖర్ ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు డా.ఎన్.శ్రీరాములు, సెక్రెటరీ బి. ఉదయకుమార్ పాల్గొన్నారు.

1 నుంచి 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ

కోట : సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి తూపిలి రాధాక్రిష్ణారెడ్డి తెలిపారు. కోటలో విలేకరులతో మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుని తిరిగి సిఎంగా చేసుకుంటే మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను అమలు చేస్తారన్నారు. ఈ విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా జనంలోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

గోపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

కోట : నేదురుమల్లి బాలకష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల తొలి ప్రిన్సిపాల్, డైరెక్టర్ గా విధులు అందించిన డాక్టర్ ఐ.గోపాల్ రెడ్డి సేవలు అమోఘమని ప్రస్తుత ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.వి. విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కోట మండలంలోని ఎన్ బి కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో డాక్టర్ ఐ. గోపాల్ రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి, ఎన్ బి కే ఆర్ కళాశాల స్థాపకులు నేదురుమల్లి.జనార్ధన్ రెడ్డి కి గోపాల్ రెడ్డి అతి సన్నిహితులు గా ఉండి ఆయన ఇచ్చిన తోడ్పాటుతో కళాశాలను ఎంతగానో అభివద్ధి చేశారని తెలిపారు. అనంతరం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితోనూ అణుకువగా ఉండి కళాశాల ఎదుగుదలకు ఉపయోగపడ్డారని గుర్తు చేశారు.

ద్రౌపతి దేవి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ సేవలు

పుత్తూరు టౌన్ : పట్టణంలో మూడు రోజులపాటు ద్రౌపతి బ్రహ్మోత్సవాలు నందు 200 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను అందించినవారిని డిఎస్పి శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని క్యూ లైన్ లను క్రమబద్ధీకరిస్తూ, తోపులాట్ల జరగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సేవలందించారు. రథోత్సవానికి ఇరువైపులా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించారు. స్కౌట్ మాస్టర్ వెంకటేశ్వర్లు, జయదేవ్, గైడ్ కెప్టెన్ రోజా, రేంజర్ లీడర్ భువనేశ్వరి, శైలజ, ఎంఎం రమ్య, రిషిక పాల్గొన్నారు.

పోటాపోటీగా టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా కనీ వినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్న రాష్ట్రా స్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను 18 మండలాల జట్లతో అల్లూరి ఆదిశేషా రెడ్డి స్టేడియం లో గత రెండు రోజులుగా జరుగుతున్నాయి. ఆదివారం నిర్వహించిన మ్యాచ్ల్లో దొరవారి సత్రం జట్టు పై చిల్లకూరు జట్టు , దక్కిలి జట్టు పై రాపూరు జట్టు , కోట జట్టు పై బాలా యపల్లి జట్టు , పెళ్లకూరు జట్టు పై నెల్లూరు కార్పొరేషన్ జట్లు గెలుపొందాయి. రాపూరు, బాలాయపల్లి, నెల్లూరు కార్పొరేషన్ జట్లు సెమీ ఫైనల్ కి చేరుకున్నాయి. సోమవారం సెమిఫైనల్, ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించి బహుమతి ప్రదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ , కరిముల్లా నిర్వహణ కమిటీ సభ్యులు మురళీసింగ్, బాబర్ పాల్గొన్నారు.

43ఎర్రచందనం దుంగలు స్వాధీనం

3 మోటారు సైకిళ్లతో 7గురు స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు సమీపంలోని అడవుల్లో కూంబింగ్ చేపట్టిన టాస్క్ ఫోర్సు పోలీసులు 43ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వీరి నుంచి 3మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు ఆర్ఐ కపానంద, ఆర్ఎస్ఐ అలీభాషా శనివారం సాయంత్రం నుంచి సత్యవేడు సమీపంలోని నాగలాపురం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున బీరకుప్పం ప్రాంతంలో కొందరు మోటారు సైకిళ్లతో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని ప్రశ్నించడంతో సంబంధం లేని సమాధానాలు చెప్పారు. దీంతో వీరిని అదుపులోకి తీసుకోగా, వీరి వద్ద 43ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు అంగీకరించారు. తమిళనాడు తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూడి తాలూకాకు చెందిన సభాపతి ధర్మన్ (45), తిరుపతి జిల్లా తొండవాడకు చెందిన ఐ.రవి(32), తిరుపతి సత్యనారాయణపురానికి చెందిన ఎన్.కోదండపాణి (46), సత్యవేడు మండలానికి చెందిన ఎం. నరసింహులు (50), తిరుపతి అవిలాలకు చెందిన బి.రమేష్ (42), నాగలాపురం బీరకుప్పంకు చెందిన ఏ రమేష్ (34), ఏ.మారయ్య (65)లుగా గుర్తించారు. దుంగలు 664కేజీలు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30లక్షలు ఉంటాయని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేసి ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన మంగళం డిపో ప్రహరీ గోడ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని మంగళం ప్రజా రవాణా డిపో ప్రహరీ 130 మీటర్లు గోడ కూలిపోయింది. శనివారం రాత్రి మంగళంలో కురిసిన వర్షానికి డిపో ప్రహరీ గోడ కూలిపోయిందని మంగళం డిపో మేనేజర్ భాస్కర్ తెలిపారు. ప్రహరీ వెంట చెట్లు వేర్లు పెద్దగా ఏర్పడడం వలన గోడ కూలిపోయినట్లు అభిప్రాయపడుతున్నామన్నారు. త్వరలో కూలిన ప్రహరీ గోడ భాగాన్ని నిర్మిస్తామని తెలిపారు.

ఫోటో: కూలిపోయిన ప్రహరీ గోడ.

దొంగోట్లపై నిఘా ఉంచాలి : పులివర్తి వినీల్

పాకాల : టిడిపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు దొంగోట్ల నమోదుపై నిఘా ఉంచాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు వినీల్ అన్నారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో పాకాల, పుదిపుట్ల బైలు, పేరసానిపల్లె పంచాయతీల లో యువతతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామలపై చర్చించారు. నియోజకవర్గంలో దొంగోట్లపై నిఘా ఉంచాలన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేద్దాం : సిపిఐ

గూడూరు రూరల్ : మతోన్మాద పాలకుల నుండి దేశాన్ని, అవినీతి పాలకుల నుండి రాష్ట్రాన్ని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమితి సమావేశం సీనియర్ నాయకులు సీతాభాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనారిటీలపై దాడులు అధికమయ్యాయన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 8 వరకు బస్సు యాత్ర జరుగుతుందన్నారు. తిరుపతిలో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని కోరారు.

టిటిడి బోర్డు సభ్యుల నియామకంపై పునరాలోచించాలి : బిఆర్ఎస్

తిరుపతి టౌన్ : తిరుపతి అనంతవీధి కూడలి నందు గల బిఆర్ఎస్ కార్యాలయం నందు నూతన తితిదే పాలకమండలి సభ్యుల నియామకంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి పునరాలోచించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ కోరారు. అయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తితిదే నందు పాలకమండలి సభ్యులుగా లిక్కర్ స్కాంలో నిందితుని, మెడికల్ కౌన్సిల్ అక్రమ ఆరోపణలను ఎదుర్కుంటున్న మరో నిందితునికి అవకాశం ఇవ్వడం చాలా దారుణమన్నారు.

అందర్నీ కలుపుకుని పోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అందరిని కలుపుకుని ముందుకు పోవాలని వన్నిరెడ్డి జాగతి సంక్షేమ సంఘం నూతన కార్యావర్గానికి ప్రముఖ కాంట్రాక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తి వన్నె రెడ్డి జాగతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లెంబాకం మునికష్ణారెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. వన్నె రెడ్లకు ఎలాంటి కష్టం ఎదురైనా సంక్షేమ సంఘం అండగా నిలబడుతుందన్నారు.

ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలలో మధుసూదన్ రెడ్డి

ఏర్పేడు : పాపా నాయుడు పేట శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవం, అగ్నిగుండం మహోత్సవం సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, గున్నేరి కిషోర్ రెడ్డి దర్శించుకున్నారు. తదనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు సీఐ శ్రీహరి, చేనేత సంఘం సభ్యులు మాజీ చైర్మన్ అర్జున్ బాబు, ఏం సి బాబు, మాధవయ్య పాల్గొన్నారు. ఎంఎల్సి సిపాయి సుబ్రమణ్యం దర్శించుకున్నారు.

ఎస్వీయూ పోలీస్ స్టేషన్లో వైసిపి విద్యార్థి సంఘం నేతలు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత ఐదు రోజులుగా అకాడమిక్ కన్సల్టెంట్ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ గా మార్చాలని వివిధ రకాలుగా నిరసన వ్యక్తం చేస్తున్న వైసీపీ పెద్దిరెడ్డి గ్రూపుకు చెందిన నాయకులను ఆదివారం పోలీస్ స్టేషన్లో నిర్బందించారు. శనివారం సాయంత్రం తొమ్మిదిన్నర గంటల వరకు ఉధతమైన వర్షంలో కూడా తమ హోదాను మార్చాలంటూ విసి కారుకు అడ్డుపడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమవారం జరిగే సీఎం కార్యక్రమంలో తమకు అపాయింట్మెంట్ ఉందని చెప్పినట్లు సమాచారం అందిందని సీఐ మురళీమోహన్ ఆ సంఘం నేతలను స్టేషన్కు పిలిపించి నిర్బంధించారు.

వైభవంగా అగ్నిగుండ ప్రవేశం

పుత్తూరు టౌన్ : పట్టణంలోని ద్రౌపది సమేత శ్రీధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాలు (తిరునాళ్ళ)అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఉదయం పురవీధుల్లో నుంచి. ధర్మరాజులు. ఊరేగింపు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు చేరుకొని. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భక్తులు. అగ్నిగుండంలో ప్రవేశించే భక్తులు. కంకణం కట్టుకొని పూలను ధరించుకొని భక్తి శ్రద్ధలతో మంచినీళ్ల గుంట. దేవుణ్ణి స్మరించుకుంటూ. అగ్నిగుండం వద్దకు చేరుకున్నారు. సాయంత్రం అగ్నిగుండంలో ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా చిత్రార్చన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సీనియర్ పాత్రికేయులు సతీమణి అర్చన చిత్రించిన చిత్రాలతో రూపొందించిన చిత్రార్చన పుస్తకాన్ని పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, తిరుపతి మేయర్ డాక్టరు శిరీషా ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక ఓ ప్రయివేట్ హోటల్లో జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ దైవానంద జీవితంలో క్షణ కాలం పాటైన ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కల్గించేది కళ మాత్రమేనన్నారు. ఓ మహిళా చిత్రాకరణి కావడం సమాజానికి ఎంతో ఉపయోగమన్నారు. తన చిత్రాల ద్వారా విలువలను తెలియజేస్తుందన్నారు. మేయరు డాక్టరు శిరీషా మాట్లాడుతూ చిత్రాలు అనేవి చాలా కళాత్మకమైనవన్నారు. చేతిరాతను బట్టే వారి వారి మనస్తత్వాలను పెద్దలు పసిగట్టేవారన్నారు. తుడా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ భార్యలో ఉన్న కళను గుర్తించి, ఆమెను ప్రోత్సహించి, వాటిని పుస్తకరూపంలో తీసుకొచ్చి అందరికి పరిచయం చేసిన చిత్రాకరిణి అర్చన భర్త శివప్రసాద్ను కొనియాడారు. తాను ఎప్పుడు కళలను ప్రోత్సహించేందుకు ముందుంటానని తెలియజేశారు. సీనియర్ పాత్రికేయులు, సాహితీవేత్త ఉమా మహేశ్వర్రావు మాట్లాడుతూ నైపుణ్యం సాధనతో వస్తుందన్నారు. నిర్మల్ బొమ్మలను రీ ప్రొడ్యూస్ చేయడంలో అర్చన తన ప్రతిభను చాటిందన్నారు. ఎస్వి శిల్ప కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్మృతి, సాంప్రదాయాల్లో కళలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి, తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ యండలం, శివజ్యోతినగర్, డోర్ నెం.20-3-2/Southwing/ 306 నందు నివసించు శ్రీధర్ గారి భార్య ఎన్. అరుణశ్రీ గారు తేది.10-06-2014 జిరాక్స్ సెంటర్ వివేకానంద సర్కిల్, తిరుపతి సమీపంలో తన ఇంటికి సంబంధించి మూలదాత విక్రయ పత్రం తేది. 25-06-2011 డాక్యుమెంటు నెం. 2958/2011 దస్తావేజును పోగొట్టుకున్నారు. సదరు విషయమై తిరుపతి అలిపిరి పోలీస్స్టేషన్ నందు అప్లికేషన్ నెం.MLDO12300353917 తేది. 19-08-2023 ఫిర్యాదు చేయబడినది. సదరు ఫిర్యాదుపై స్పందించిన పోలీసువారు తగు రీతిన విచారించి, డాక్యుమెంటు లభించని కారణంగా నాన్ట్రేసబుల్ సర్టిఫికేట్ కూడా జారీ చేసియున్నారు. కావున డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన చిరునామాకు తెలియజేయుగలరు. అనంతరం వచ్చు అభ్యంతరములు, ఆక్షేపణలు పరిశీలించబడవు.

ఇట్లు,
A. SURESH, LLM., MBA.,
ADVOCATE
19-42-58-620, Raja Reddy, Colony,
S.T.V. Nagar, TIRUPATI- 517501
Cell : 9030442579